నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
# వికారాబాద్
సోమవారం 20 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 20, 2023
VIKARABAD
పేజీలు : 12
PAGES



బొంరాస్‌పేట: హకీంపేటలో ప్రచారం చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

దుద్యాల మండలంలోని హకీంపేటలో ప్రచారం

బొంరాస్‌పేట, నవంబర్ 19 : అభివృద్ధి, సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దుద్యాల మండలంలోని హకీంపేట గ్రామంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, కొడంగల్ నియోజకవర్గంలో ఐదేండ్లలో జరిగిన ప్రగతిని మంత్రి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ చెప్పే మోసపూరిత మాటలను నమ్మితే ప్రజలు కోరి కష్టాలు తెచ్చుకున్నట్లేనని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి బీఆర్‌ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.

11



## 10 హెచ్‌పీ మోటర్లా..
## బోరు మనాల్సిందే..



పెద్ద మోటర్లతో భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం

ఒక్కో రైతుపై అదనంగా రూ.2 లక్షల వరకు భారం

కాంగ్రెస్‌ను నమ్మితే.. రైతుల బతుకులు ఆగమాగమే

కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని రేవంత్‌పై జిల్లా అన్నదాతలు ఆగ్రహం

**వ్యవసాయానికి** బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంట్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న అడ్డగోలు వాదనలపై ఉమ్మడి జిల్లా రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. వ్యవసాయ రంగం, దాని అవసరాలు, కరెంట్, భూగర్భ జలాలు, పంపు మోటర్లు, వాటి వాడకం ఇలా ఎందులోనూ కనీసం అవగాహన లేదన్నట్లుగా రేవంత్‌రెడ్డి పూటకో తీరుగా మాట్లాడుతుండడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. ముందు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డి దాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరో కొత్త పల్లవి అందుకున్నారు. ప్రస్తుత వ్యవసాయ రంగంలో సాధ్యమే కాని 10హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటర్లు వాడితే మూడు గంటలు కరెంట్ చాలదా అని అంటున్నారు. వ్యవసాయంలో ఎంత సామర్థ్యం ఉన్న మోటర్లు వినియోగిస్తారు? స్థానికంగా అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను బట్టి ఆ నీటిని తోడేందుకు ఎంత సామర్థ్యం గల మోటర్లు వాడాలి? ఇలాంటి విషయాలు అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి తన డొల్లతనాన్ని ప్రదర్శిస్తున్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ విజన్‌తో గాడిలో పడిన వ్యవసాయాన్ని ఆగం చేసేందుకు ఇప్పటి నుంచే రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని రైతులు అనుమానిస్తున్నారు. మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతుందని ప్రశ్నిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్ల భారం ఎలా భరిస్తారని నిలదీస్తున్నారు. ఉన్న మోటర్లను పక్కనేసి 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటే కనీసం ఒక్కో మోటరుపై ఒక్కో రైతు లక్ష నుంచి రెండు లక్షల రూపాయల అదనపు భారం మోయాల్సిందే. ఇవన్నీ ఏమీ ఆలోచించని రేవంత్‌రెడ్డి ఉచిత కరెంట్‌పై అడ్డగోలుగా మాట్లాడడం తగదని, కాంగ్రెస్ నేతల జిమ్మిక్కు రాజకీయాల మాయలో పడబోమని రైతులు స్పష్టం చేస్తున్నారు.

-వికారాబాద్, నవంబర్ 19
(నమస్తే తెలంగాణ)

12

## కులవృత్తులకు జీవం..

జిల్లాలో 1064 హెయిర్ సెలూన్లు, 1601 లాండ్రీ షాపుదారులకు లబ్ధి

గొల్లకురుమలకు గొర్రెలు,
మత్స్యకారులకు చేపపిల్లల పంపిణీ

రజకులు, నాయీ బ్రాహ్మణులకు విద్యుత్తు సబ్సిడీ

ఇప్పటివరకు రూ.5 కోట్ల మేర సబ్సిడీని చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం



ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న ముదిరాజ్ కులస్తులు

## ముదిరాజ్‌ల సంక్షేమానికి పెద్దపీట

బీసీల అభివృద్ధికి బీఆర్‌ఎస్ చేయూత

మరోసారి గెలిపించండి మరింత అభివృద్ధి చేస్తా

ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో అభ్యర్థి రోహిత్‌రెడ్డి

బీఆర్‌ఎస్‌కు ముదిరాజ్ కులస్తుల సంపూర్ణ మద్దతు

ముదిరాజ్ కులస్తుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ పెద్దపీట వేసిందని బీఆర్‌ఎస్ తాండూరు అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్ఠానం బీసీలకు సీట్లు ఇస్తామని ఆశచూపి మొండి చెయ్యి చూపిందన్నారు. సీట్లు అమ్ముకొని బీసీలకు తీరని అన్యాయం చేసిన రేటెంతరెడ్డికి ఈ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలన్నారు. బీసీల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మరోసారి తనను గెలిపించి మరింత అభివృద్ధి చేసే అవకాశమివ్వాలన్నారు. కాగా, ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. -తాండూరు, నవంబర్ 19

11



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ముదిరాజ్ కులస్తులు